## భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల సిఓఈలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 18:



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల (సిఓఈ) లో 2024-25 విద్యా సంవత్సరం గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ఎంపీసీ, బైపీసీలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. దేవదాను ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 2024 సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవనన్న తెలంగాణ రాష్ట్ర గిరిజన బాల బాలికలు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. బోధన ఆంగ్ల మాధ్యమంలో ఉండునని, ప్రవేశం పొందిన వారికి ఇంటర్ తో పాటు, ఐఐటి-జేఈఈ,నీట్ మొదలగు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు, చక్కని సదుపాయాలు కల్పించబడునని వెల్లడించారు. గతంలో ఈ కళాశాలలో చదివిన అనేకమంది బాలికలకు ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్, జిఎఫ్ టిఐ, ఐ ఐ ఎస్ ఈ ఆర్, సెంట్రల్ యూనివర్సిటీ సీట్లు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. లిప్రవేశ ప్రకటన పూర్తి వివరాల కోసం %www.tgtwgurukulam. telangana.gov.in లేదా http:// ttwreiscoe.cgg.gov. in వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తు ఫీజు రూ.200 అని, దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఫిబ్రవరి 5వ తేదీని పేర్కొన్నారు.

## బూర్గం పహాడ్ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ జనవరి 18 బూర్గంపహాడ్ లోని మైనారిటీ




బాలికల గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు అర్హులైన మైనారిటీ, ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించారు. ఆసక్తి కలిగిన అర్హులైన విద్యార్థులు ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి.వి.గీతా జ్యోతి సూచించారు. టెమ్రీస్ అధికారిక వెబ్‌సైట్ www.tmreistelangana.caq.gov.in ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.మైనారిటీలు (ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులు), మైనారిటీయేతర (ఎస్సి, ఎస్టి, బిసి, ఒసి లు) కమ్యూనిటీల నుండి అర్హులైన అభ్యర్థులు టెమ్రీస్ మొబైల్ యాప్ (గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) ద్వారా బూర్గం పహాడ్ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలల్లో 5 వ తరగతి మైనారిటీల ప్రవేశాలు 2024- 25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి లో మైనారిటీలకు -ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్, నాన్-మైనారిటీల కోసం- లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఫిబ్రవరి 6వ తేదీ లోగా లేదా రాష్ట్రంలోని ఏదైనా టిఎంఆర్ సంస్థ లేదా ఏదైనా ఇంటర్‌నెట్ కేంద్రం నుండి ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించాలని కోరారు. మరిన్ని వివరణల కోసం టెమ్రీస్ అధికారిక వెబ్‌సైట్ www.tmreistelangana.cag.gov.inని సందర్శించవచ్చున్నారు. లేదా రాష్ట్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌ల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి లేదా పాటశాల ప్రిన్సిపాల్ నంబర్ : 7995057880 సంప్రదించవచ్చున్నారు.



## మరో పది పదిహేను రోజుల్లో గజ్వేల్ కు రానున్న కేసీఆర్

### గజ్వేల్ అభివృద్ధిని అడ్డుపడుతున్న కాంగ్రెస్ వాళ్లు మాజీ మంత్రి: హరీష్ రావు

గజ్వేల్:18 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 111018 భారీ (45031) మెజార్టీతో సమీప అభ్యర్థులైన ఈటెల రాజేందర్ ( 65844), తుంకుట నర్సారెడ్డిని( 32289) ఓడించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గజ్వేల్ నియోజకవర్గం నుండి గెలిచిన సందర్భం పురస్కరించుకొని శుక్రవారం గజ్వేల్ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లోటిఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీల కుట్రలను చేదించి గజ్వేల్ ప్రజలు కేసీఆర్ ను గెలిపించుకున్నారన్నారు. బిఆర్ ఎస్ పార్టీ వచ్చాక కేసులు తగ్గాయని, ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉన్నా గజ్వేల్ లో ఏ పార్టీ వారిపై కేసులు పెట్టలేదు వేదించలేదన్నారు. బి అర్ ఎస్ హయాంలో హత్య రాజకీయాలు, క్రిమినల్ కేసులు, దండగలు కట్టుడు, పంచాయతీలు లేకుండే అని, పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుడు లేకుండా చేసిందన్నారు. గజ్వేల్ లో గత చరిత్ర వీళ్ళ గవర్నమెంట్ వస్తే వారిని, వారి గవర్నమెంట్ వస్తే వీరిని కేసులతో వేదించేవారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా కాలేదు కేసులే కేసులని, కాంగ్రెస్ అభివృద్ధి అంతా కేసులు, కుట్రలు, బెదిరించుడన్నారు. కేసీఆర్ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తే, కాంగ్రెస్ కేసుల్లో ముందుకు పోతుందన్నారు. గవర్నమెంట్ రాగానే డిసెంబర్ 9 న రెండు లక్షల రూపాయల రున మాఫీ చేస్తామని అన్నారు.

ఇంత వరకు చేయలేదు కదా రైతు బంధు లేదు, నిరుద్యోగ భృతి లేదు, 4 వేల పెన్షన్ లేదు, ఉచిత విద్యుత్ లేదు ఇంత వరకు చెప్పింది ఇవ్వలేదన్నారు. కెటిఆర్ అర్ దావొస్ కు వెళ్తే డబ్బులు దండగ అన్నారు, ఇప్పుడు మీరెందుకు వెళ్లారో చెప్పాలన్నారు. అధాని అవినీతి వెనుక ప్రధాని ఉన్నాడనీ రాహుల్ అంటే రేవంత్ రెడ్డి వెళ్లి కౌగిలించు కుంటారు. ఎవరు కరెక్ట్ అర్థం కావడం లేదన్నారు. గజ్వేల్ లో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు కేటాయించిన డబ్బులను కాంగ్రెస్ వాళ్లు ఆపి అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు.పోయిన యాసంగి కంటే ఈ యాసంగిలో సాగు విస్తీర్ణం తగ్గుతుందని, రైతులకు భరోసాను ఇవ్వండి సాగు విస్తీర్ణం పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఇప్పుడిప్పుడే కేసీఆర్ ఆరోగ్యం కుదుట పడుతుంది, పది పదిహేను రోజుల్లో ఆయనే గజ్వేల్ కి వస్తారన్నారు. కర్ణాటకలో ఆరు నెలలైనా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదు, అక్కడ ఆంటీ కాంగ్రెస్ నడుస్తుంది.రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పరిస్తితి అదే అయితదన్నారు. కొండపొచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నుండి నీళ్ళు విడిచి చెరువులలో నీళ్ళు నింపాలని గజ్వేల్ నుండి డిమాండ్ చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ , మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీపీలు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బల్మూర్ వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ ఎంపిక పట్ల హర్షం

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్

గజ్వేల్:18 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

కష్టపడ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ గుర్తిస్తుంది అనుటకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక నిదర్శనం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ పిసిసి కార్యనిర్వహాక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం.అలాగే అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నము. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా విద్యార్థుల సమస్యలపై ప్రజా సమస్యలపై ఆలు పెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని అక్రమ కేసులు బనయించిన శారీరిక భౌతిక దాడులు చేసిన భయపడకుండా విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం పై గాలం ఎత్తి ఎన్నో ఉద్యమాలు నడిపిన విద్యార్థి నాయకుడు రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ గారిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం మాలాంటి విద్యార్థి యువజన కాంగ్రెస్ లో పనిచేసిన కార్యకర్తలకు చాలా సంతోషాన్ని ఇచ్చింది అలాగే విద్యార్థి నాయకుడిగా యువజన కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్తుతం పీసీసీ కార్యనిర్వహాక



అధ్యక్షుడిగా పిసిసి, గాంధీభవన్ వ్యవహారాలను చూస్తూ పూర్తిస్థాయి పార్టీకి అంకితమైన బీసీ ముద్దుబిడ్డ మహేష్ కుమార్ గౌడ్ ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాటి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాదని చెప్పకనే చెప్పిందని పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తలకు పార్టీలో ప్రభుత్వంలో సముచిత స్థానం ఉండబోతుందని రుజువు అయింది. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బాలు, అహ్మదీపూర్ బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కవన గీతం

అస్తమించనివాడు కవిశ్వరుడు
మస్కబారనివాడు కవిశ్వరుడు
జ్ఞానదృష్టితో తాను విశ్వాన్ని చుట్టేస్తాడు
అజ్ఞానాన్ని తొలగించే అక్షరయుధం అవుతాడు
అసమానతల్ని ఎండగడతాడు
వివక్షతల్ని ప్రశ్నిస్తాడు
కులాల కలహాలు వద్దంటాడు
మతముద్యాలు తగదంటాడు
మనుషులమంతా ఒకటేనంటాడు
ఎవరి మనోభావాలు నల్గొద్దాంటాడు
ప్రకృతి మనిషికి వరమంటాడు
పంచభూతులతో తన బతుకు అంటాడు
మూఢనమ్మకాల్ని నమ్మొద్దు అంటాడు
వాస్తవాల వైపు నడవాలి అంటాడు
అందరూ సృష్టిలో భాగమేనంటాడు
ఎవరి జీవనానికి ఆటంకం కలగకూడదంటాడు

**విజ్ఞాన కళా నేత్రం**
**కవిరాజా**





## ప్రజా కలం తెలుగు దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన వరంగల్ సిపి అంబర్ కిషోర్



హన్మకొండ జనవరి 18
ప్రజా కలం ప్రతినిధి
హనుమకొండ జిల్లా ప్రజా కలం తెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ ముంజాల అనిల్ ఆధ్వర్యంలో గురువారం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను హన్మకొండలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి అంబర్ కిషోర్ ఆవిష్కరించారు.

అనంతరం సీపీ గారు మాట్లాడుతూ ప్రజా కలం తెలుగు దిన పత్రిక అక్షరమే ఆయు ధంగా రాస్తూ ప్రజల అభినందనలు పొందుతున్న పత్రిక ప్రజా కలం దిన పత్రిక అని అన్నారు.

అనంతరం సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్ ప్రజా కలం తెలుగు దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఎంతో ఆకర్షనీయంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ విన్న శివకుమార్,అశోక్,కమల్ కుమార్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకలం దినపత్రిక పోలీస్ అధికారి చేతుల మీదుగా ఆవిష్కరణ



ఆర్మూర్:(ప్రజా కలం ప్రతినిధి)
జనవరి 18
రెండు తెలుగు రాష్ట్రాల్లో ముంబై వలసజీవుల్లో చాలా ప్రాచుర్యం పొందిన దినపత్రిక "ప్రజా కలం" అనేది జగం ఏర్గిన సత్యం. అయితే ప్రతి ఏటా ఈ పత్రిక తమ పాఠకుల కోసం జన బహుళ్యం కోసం క్యాలెండర్ వెలువరిస్తూ వస్తుంది. అదే విధంగా పత్రికలో నిర్భయంగా నిజాలు రాసి ప్రజల ఆదరణ పొందుతున్నది. గురువారం జిల్లా నిజామాబాద్ ఆర్మూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ప్రజా కలం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) జగ్దిష్ చందర్ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జగ్దిష్ మాట్లాడుతూ పత్రిక యజమానికి, ఎడిటర్, విలేకరి అంగులి మాలజీ గార్లకు నూతన సంవత్సర క్యాలండర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ముందు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు ప్రజాస్వామ్యానికి మధ్యవర్తులు, అవినీతిని బయట పెట్టడంలో పత్రికలు ముందుంటా యన్నారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జర్నలిస్టులు ముకేష్,మామిడి రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డి జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చిత్రపటాలకు గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి అనతి కాలంలోనే అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్న లక్ష్మణ్, గయాజుద్దీన్, సామెల్, శ్రీనివాస్ రెడ్డి, కురుమ సాయిబాబా, నాగం శ్రీనివాస్, మహిళా నేత అరుణ, మహేందర్, సంతోష్, నగేష్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భగలాముఖి అమ్మవారి అష్టమి పూజ



ఎల్లారెడ్డి జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ప్రముఖ జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ నివాసంలో కొలువుదీరిన శ్రీ భగలాముఖి అమ్మవారి అష్టమి పూజా కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఠంలో ఉదయం 9 గంటల నుండి అమ్మవారికి అష్టమి పూజా, అభిషేకాలు పుష్పార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అలాగే అమ్మవారికి భక్తుల చేత మంత్రంతో సంకల్పం చేయించి, మహిళల చేత అమ్మవారి భక్తి గీతాలు పారాయణం చేశారు. అనంతరం అష్టమి పూజ మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వా పథకాలు సద్వినియం చేసుకోవాలి

### ములుగు మండల బిజెపి అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్

గజ్వేల్: 18 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గురువారం గజ్వేల్ నియోజకవర్గం లోని బైలంపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు. బ్యాంక్ అధికారులు మెడికల్ సిబ్బంది డాక్టర్ పల్లవి ఉమారాణి ఐడిబిఐ బ్యాంక్, మంజీరా మేనేజ్మెంట్ బ్యాంక్ అధికారులు, మెడికల్ అధికారులు ములుగు మండల బిజెపి అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు జన్ ధన్ యోజన ముద్ర లోన్లు కిసాన్ సామాన్ యోజన మరియు ఆరోగ్య భీమా జీవన్ జ్యోతి లాంటి పథకాల గురించి మరియు గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా ములుగు మండల బిజెపి అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ సేవలను పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఆర్థికంగా ముందుకు వెళ్లాలని వివరించారు. అనంతరం క్షయ వ్యాధి నివారణ ప్రభుత్వం చేపట్టిన



అధికారులు గురించి క్షయ వ్యాధిని జయించిన వ్యక్తి పి హెచ్ సి డాక్టర్లు ఆశ వర్కర్ల సహకారంతో అతను క్షయ వ్యాధి నుండి బయటపడ్డానని తెలియజేశారు.

అదేవిధంగా బ్యాంక్ అధికారులు డాక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ సేవలను పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఆర్థికంగా ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది, మరియు గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో జాప్యం లేకుండా చూడాలి

### జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ జనవరి 18
ప్రజా కలం ప్రతినిధి
ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో జావ్యం లేకుండా చూడాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్డ్ క్యాస్ట్స్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సి, ఎస్టీ కేసులు, వాటి పురోగతి, ఎస్సి ఎస్టీలకు సంబంధించిన రెవెన్యూ అంశాలపై, సమస్యలపై సమీక్షించారు. గత విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో లేవనెత్తిన అంశాలు తీసుకున్న చర్యల పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ఎస్సి ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన అంశాలపై సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకుని పరిష్కరించాలని అన్నారు. ఇప్పటి వరకు అందిన ఫిర్యాదుల పరిష్కారానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదులు వస్తే ఎలాంటి చర్యలు చేపట్టారనే వివరాలను వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నాయని వాటి పై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకోసారి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. బాధితులకు పరిహారం అందేవిధంగా చర్యలు చెపడతామన్నారు. అదేవిధంగా ప్రతి నెల 30వ తేదీన గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 2018 నుండి ఇప్పటి వరకు 27 కేసులు విచారణ లో ఉన్నాయన్నారు. పెండింగ్ ట్రయల్ కేసులు 2010 నుండి ఇప్పటి వరకు 183 కేసులు ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు రూ. 1045000 పరిహారం అందించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మెన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఎస్సి ఎస్టీలకు సంబంధించిన వివిధ ఫిర్యాదులపై అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఎంత ఉన్నాయి, ఏమైనా కబ్జా అయ్యాయా, ఎఫ్టీఎల్ పరిధిలో భూములు ఎంత వరకు ఉన్నాయనే వివరాలను అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం. ఏ. భారీ, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలె, హనుమకొండ ఆర్డీవో రమేష్, కాజిపేట ఏసీపీ డేవిడ్ రాజ్, మామూనూరు ఏసీపీ సతీష్ బాబు, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఇ. వి. శ్రీనివాస రావు, డాక్టర్ పల్లెపాడు దామోదర్, చుంచు రాజేందర్, నునావత్ జవహర్ లాల్, సింగారపు రవి ప్రసాద్, రడపాక పరంజ్యోతి, ఎస్సి వెల్ఫేర్ డీడీ నిర్మల, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవీ లత, హనుమకొండ, సుబేదారి, కె యూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రావు , షూకూర్, అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమాల గురించి అవగాహన కల్పించిన ముప్కాల్ పోలీసులు

ముప్కాల్:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 18
జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని




ఎస్సై భాస్కరచారి మరీయు పోలీస్ సిబ్బందితో, గ్రామ వ్యాపారస్తులకు సిసి కెమెరా పెట్టుకోవాలని మరియు రోడ్ భద్రత నియమాలు , హెల్మెట్ పెట్టుకోవాలని , రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకూడదు అని చెప్పడం జరిగింది. పిల్లలు చెడు దారులు పట్టకుండా వాళ్ళ మూమెంట్స్ గమనిస్తూ ఉండాలి అని అన్నారు.మరియు మొబైల్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై అవగాహన ఇవ్వడం జరిగింది. అలాగే అనుమానస్పద వ్యక్తులు కనపడితే పోలీస్ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయురాలు సౌజన్య

గజ్వేల్ నియోజకవర్గం:18 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలం కొల్గుర్ గ్రామంలో ఇటీవల తల్లి తండ్రులు కన్ను మూయడం తో అనాథలుగా మిగిలిన చిన్నారులకు గురువారం అహ్మదిపుర్ గ్రామానికి చెందిన సౌజన్య అనే ఉపాధ్యాయురాలు తన మిత్రులు సహాయం



తో 14 వేల రూపాయలను ఎంపీటీసీ గౌడుగు జ్యోతి స్వామి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ గౌడుగు జ్యోతి స్వామి మాట్లాడుతూ నిరుపేద చిన్నారులకు అండగా నిలిచి మానవత్వం చాటుకున్న టీచర్ సౌజన్య వారి మిత్ర బృందం కు ధన్యవాదాలు తెలిపారు ఇంకా ఎవరైనా మానవతా వాదులు స్వచ్ఛంద సంస్థలు అనాథ చిన్నారులకు సహాయం చేయాలని ఆకాంక్షలు ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు బాలకిషన్, మైసయ్య, చెందర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక క్యాలండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మల్కాజిగిరి,జనవరి18,(ప్రజా కలం ప్రతినిధి)

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక క్యాలండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ వికలాంగులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అన్నారు. 2024 నూతన సంవత్సర క్యాలండర్ నీ ముద్రించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్,మహిళ కో కన్వీనర్ కె నాగలక్ష్మి,నాయకులు బాలయ్యా,షైన్ బేగం, రమేష్,బాలాజీ,భాను, బ్రమ్మయ్య,నాగరాజు,ఐలయ్య ,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపు



హన్మకొండ జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి


కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ రోజు శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా గ్రామ పర్యటన నిర్వహించడం జరిగిందని ఈఓ మరియు అర్చకులు అన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### - ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 18.

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్



టీఎన్ యజ్ఞశ్రీ తెలిపారు. ఆరవ తరగతిలో మొత్తం సీట్లకు గాను ప్రవేశ పరీక్ష ఉంటుందని 7,8,9,తరగతులో వివిధ కారణాలతో వెళ్లిపోయిన విద్యార్థుల స్థానంలో ఖాళీ అయిన సీట్లను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి భర్తీ చేస్తామని తెలిపారు. కావున విద్యార్థులు దరఖాస్తులను ఈనెల 22వ తేదీ వరకు నేరుగా ఆదర్శ పాఠశాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7వ తేదీన ఉంటుందని స్పష్టం చేశారు.

## ఈనెల 20, 21 తేదీల్లో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం

### - ఎల్లారెడ్డి తహసిల్దార్ మహేందర్ కుమార్

ఎల్లారెడ్డి జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఈనెల 20, 21 తేదీల్లో నూతన ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి తహసిల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో తమ అధికారులు, సిబ్బంది దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను